ప్రజాశక్తి
శనివారం 21 సెప్టెంబరు 2024
5
శ్రీకాకుళం




నేడు గురజాడ జయంతి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

గురజాడ అప్పారావు 162వ జయంతి సభను నగరంలోని విశాఖ-ఎ కాలనీలో గల సన్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించనున్నట్లు సాహితీ స్రవంతి కన్వీనర్ కె.శ్రీనివాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ప్రధాన వక్తగా ప్రముఖ కథా రచయిత అట్టాడ అప్పలనాయుడు, ముఖ్య అతిథిగా సన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.జయరాం, విశిష్ట అతిథిగా అంబేద్కర్ యూనివర్సిటీ తెలుగు ఆచార్యులు డాక్టర్ కె.ఉదయ్‌కిరణ్ పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు, మేధావులు, కవులు పాల్గొనాలని కోరారు.

నాడు అక్రమం.. నేడు సక్రమం



- 2016-18 కాలంలో రూ.545 కోట్ల 'నీరు-చెట్టు' పనులు
- అవకతవకలపై గత వైసిపి ప్రభుత్వం విచారణ
- విజిలెన్స్ దర్యాప్తులో భాగంగా రూ.22 కోట్లు నిలిపివేత
- అవే పనులకు బిల్లుల చెల్లింపులు చేపడుతున్న కూటమి ప్రభుత్వం

జిల్లాలో టిడిపి ప్రభుత్వ హయాంలో నీరు-చెట్టు పేరుతో కోట్లాది రూపాయల పనులు చేపట్టారు. 2016-18 కాలంలో చేపట్టిన పనుల్లో చాలావరకు బిల్లులు చెల్లింపులు చేశారు. చివరి విడతలో చేపట్టిన పనుల్లో చాలావరకు డబ్బులు ఇవ్వలేదు. 2019 ఫిబ్రవరిలో ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో చెల్లింపులు ఆగిపోయాయి. ఆ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులపై విజిలెన్స్ విచారణకు ఆదేశించి రూ.22 కోట్ల మేర బిల్లులు ఆపేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రావడంతో, పెండింగ్ బిల్లులను చెల్లించాలని నిర్ణయించి నిధులను విడుదల చేసింది. అవకతవకలు చోటుచేసుకున్నాయని విజిలెన్స్ విచారణ చేపట్టిన పనులకు బిల్లుల చెల్లింపులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2015 ఫిబ్రవరిలో నీరు-చెట్టు పనులను ప్రారంభించారు. జిల్లాలో ఆ కార్యక్రమాన్ని అప్పటి కార్మికశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గార మండలం వాడాడలో 2015 మేలో ప్రారంభించారు. జిల్లాలో ఉన్న సుమారు ఎనిమిది వేల చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టి అభివృద్ధి చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ప్రభుత్వం వాటికి ఆమోదం తెలిపి విడతల వారీగా పనులు చేపట్టేందుకు నిధులూ విడుదల చేసింది. శ్రీకాకుళం ఇరిగేషన్ డివిజన్, నరసన్నపేటలోని మెంటెనెన్స్ విభాగం, ఆమదాలవలస డివిజన్, టెక్కలి ప్రధాన కాలువ విభాగం, ప్రత్యేక కట్టడాల విభాగం, సీతంపేటలోని ప్రత్యేక చిన్నతరహా నీటిపారుదల విభాగం, నీటిపారుదల అభివృద్ధి సంస్థ, ప్రత్యేక పరిశోధనా విభాగం, శ్రీకాకుళం, తోటపల్లి డివిజన్ల పరిధిలో కోట్లాది రూపాయల పనులు జరిగాయి. 2016-18 వరకు మొత్తం రూ.545 కోట్ల మేర పనులు చేపట్టారు. 2016-17లో 5,460 రకాల పనులు చేపట్టారు. వీటి విలువ రూ.395.65 కోట్లుగా ఉంది. 2017-18లో రూ.150 కోట్ల విలువైన 1861 పనులను మంజూరు చేశారు.

నామినేటెడ్ పద్ధతిపై పనుల కేటాయింపు

నీరు-చెట్టు కింద చెరువుల్లో ప్రధానంగా పూడిక తీయడం, చెరువులను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. వీటిలో చిన్న, మధ్యతరహా పనులను ఉపాధి హామీ చట్టం కింద కూలీలతో చేయించాలని అప్పట్లో ప్రభుత్వం నిర్ణయించింది. పెద్ద చెరువులను యంత్రాలతో అభివృద్ధి చేసే విధంగా నిబంధనలు రూపొందించింది. చెరువుల అభివృద్ధితో పాటు కాలువల్లోనూ పూడిక తొలగించే పనులు చేపట్టారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు నామినేటెట్ పద్ధతిన పనులు కేటాయించారు. గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలే పనులు చేపట్టారు.

రూ.22 కోట్ల మేర పెండింగ్ బిల్లులు

నీరు-చెట్టు పనులకు సంబంధించిన బిల్లులను అప్‌లోడ్ చేసినా 2018-19 వరకు నాటి టిడిపి ప్రభుత్వం చెల్లింపులు చేయలేదు. ఎన్నికలు దగ్గర పడడంతో అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు, పసుపు-కుంకుమ కింద మహిళకు వాటిని మళ్లించారని అప్పట్లో వార్తలు వచ్చాయి. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నీరు-చెట్టు బిల్లులు చెల్లించవచ్చన్న ధీమాతో ఆ బిల్లులను పెండింగ్‌లో ఉంచినట్లు అప్పట్లో చర్చ సాగింది. తీరా 2019 ఎన్నికల్లో టిడిపి ఓటమిపాలవడంతో డబ్బులు ఆగిపోయాయి. జిల్లావ్యాప్తంగా మొత్తం 756 పనులకు సంబంధించి రూ.22 కోట్ల మేర బిల్లులను నిలిపేసింది. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన నాయకులు, కార్యకర్తలు లబోదిబోమన్నారు.

అవకతవకలపై విజిలెన్స్ విచారణ

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నీరు-చెట్టు బిల్లుల చెల్లింపునకు నిరాకరించింది. దీనిపై పనులు చేపట్టిన వారిలో కొంతమంది కోర్టును ఆశ్రయించారు. అదే సమయంలో నీరు-చెట్టు అవకతవకలపై వైసిపి ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. అందులో పలురకాల నిబంధనల ఉల్లంఘన, అక్రమాలకు పాల్పడినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని చిన్నవిగా చూపి స్వల్ప జరిమానాలతో బిల్లుల చెల్లింపులకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అధికారులు చెప్తున్న లెక్కల ప్రకారం రూ.పది లక్షల మేర అవకతవకలు చోటుచేసుకున్నాయని జలవనరులశాఖ అధికారులు చెప్తున్నారు. వాటిని బిల్లుల చెల్లింపు సందర్భంలో వసూలు చేస్తామని చెప్తున్నారు.



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ఆలస్యమైనా హామీలన్నీ అమలు

- జిల్లాకు ఎయిర్‌పోర్టు తీసుకొస్తాం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు
- కొబ్బరి పార్కు ఏర్పాటుకు కృషి
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - కవిటి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నాలుగు రోజులు ఆలస్యమైనా తప్పకుండా అమలు చేస్తామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన నేపథ్యంలో మండలంలోని రాజపురంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఏం సాధించారని కొందరు విమర్శిస్తున్నారని, ఈ వంద రోజుల్లో రాష్ట్ర ప్రజలు, అధికారులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లభించాయన్నారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా అవకాశం లభించడం వల్ల జిల్లాలో విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసుకోవాలనే ఆలోచన ఉన్నట్టు వెల్లడించారు. టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాల్లో స్థలాన్ని గుర్తించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు పరిశ్రమలను తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య లేకుండా చూస్తామన్నారు. పోర్టు పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని, తద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. భోగాపురం విమానాశ్రయం ద్వారా విజయనగరం, శ్రీకాకుళం జిల్లా నిరుద్యోగులకు అవకాశాలను కల్పిస్తామన్నారు.

యువ నాయకత్వం, అధికారం కలిస్తే అభివృద్ధి

జిల్లాలో యువ నాయకులు, అధికారులు ఉన్నారని... రాజకీయ, అధికార యంత్రాంగం కలిస్తే అభివృద్ధి కనిపిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ కార్యక్రమానికి వాతావరణం అనుకూలించకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాలేకపోయారని తెలిపారు. గత ముఖ్యమంత్రి రూ.14 లక్షల కోట్ల అప్పులు తెచ్చి రూ.నాలుగు లక్షల కోట్లు లబ్ధిదారులకు ఇచ్చి రూ.పది లక్షల కోట్లను వెనకేసుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాలను చివరికి రాష్ట్ర సచివాలయం సహా అన్నీ తనఖా పెట్టారన్నారు. కేవలం బటన్ నొక్కడంతోనే రాష్ట్రాన్ని వెంటిలేటర్ పైకి తీసుకుపోయారని విమర్శించారు. ఏ శాఖపై సమీక్ష చేస్తున్నా అప్పులే కనిపిస్తున్నాయన్నారు. ఈ వంద రోజుల పాలనలో పెంచిన పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలను చేపట్టామన్నారు. రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకం అందిస్తామని చెప్పారు. వంశధార, బాహుదా నదులను అనుసంధానం చేసి సాగునీరు కల్పిస్తామన్నారు. కొబ్బరి పార్కు ఏర్పాటుకు ప్రయత్నాలు మొదలయ్యాయని వెల్లడించారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ చేపడతామన్నారు.

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధులను ఇస్తున్నామని చెప్పారు. ఉద్దానం ప్రాంతంలో ఎక్కడ చూసినా కొబ్బరి జీడి మామిడి కనిపిస్తున్నాయని, ఈ ప్రాంత అభివృద్ధికి కోకోనట్ పార్కుతో పాటు అనుబంధ పరిశ్రమలను తీసుకొచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు.

కొబ్బరిని బతికించండి

ఉద్దానం రైతుల బతుకు అయిన కొబ్బరిని బతికించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఎమ్మెల్యే అశోక్ మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. బెంతు ఒరియాలు నేటివిటీ కోసం పడుతున్న ఇబ్బందుల పరిష్కారం కోసం ప్రతిపాదన చేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో మేజర్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తయ్యేసరికి చాలా సమయం పడుతుందని, ఈలోగా మైనర్ ఇరిగేషన్‌ను పూర్తి చేయాలని కోరారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు. అనంతరం వంద రోజుల పాలనకు సంబంధించిన బ్రోచర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, ఆర్‌డిఒ భరత్ నాయక్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఆహ్లాదకరంగా విజయాదిత్య పార్కు

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

నగర శివారులోని విజయాదిత్య పార్కును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసాదరావుతో కలిసి విజయాదిత్య పార్కును శుక్రవారం సందర్శించారు. పార్కు పునరుద్ధరణ పనులకు ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. నగరపాలక సంస్థ, పర్యాటక శాఖలు ప్రత్యేక దృష్టిసారించి పార్కును అభివృద్ధి చేయాలన్నారు.

గతంలో మంజూరు చేసిన ఆర్‌ఎఫ్‌పి పనులు పూర్తి చేయాలని జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావును ఆదేశించారు. రెండు రోజుల్లో పార్కును పూర్తిగా శుభ్రం చేయాలన్నారు.



విజయాదిత్య పార్కును పరిశీలిస్తున్న కలెక్టర్, జెసి

ఖరీఫ్‌కు రూ.3,500 కోట్ల రుణాలు

లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.సూర్యకిరణ్

ప్రజాశక్తి - పలాస

ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో రూ.3,500 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.సూర్యకిరణ్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పలు బ్యాంకుల మేనేజర్లు, వ్యవసాయ శాఖ, వెలుగు, మెప్మా అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రూ.3,148 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, రూ.3,500 కోట్లు ఇచ్చామన్నారు. రబీ సీజన్‌లో రూ.2,099 కోట్ల రుణాల మంజూరును లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 50 వేల డ్వాక్రా సంఘాలకు గతేడాది రూ.1200 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, రూ.2,200 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.రెండు వేల కోట్ల రుణాలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు రూ.500 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు చెప్పారు. పి.ఎం విశ్వకర్మ పథకంలో భాగంగా 18 రకాల కుల వృత్తులకు రూ.లక్ష నుంచి రూ.మూడు లక్షల వరకు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ రుణాలకు ఐదు శాతం మాత్రమే వడ్డీ పడుతుందన్నారు. టిడ్కో గృహాలకు ఇప్పటికే రుణాలు ఇచ్చామని, ఇంకా అవసరమనుకుంటే ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయన్నారు. పలు పథకాల ద్వారా రాయితీపై రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపిడిఒ ఎన్.రమేష్ నాయుడు, జెఎంఎటిసి కన్వీనర్ హరి, ఆర్.శెట్టి, డైరెక్టర్ శ్రీనివాసరావు, పలు బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎల్‌డిఎం సూర్యకిరణ్

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2002 నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే ఆర్‌ఎంపి, పిఎంపిలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి బి.మీనాక్షి ఒక ప్రకటనలో హెచ్చరించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆర్‌ఎంపి, పిఎంపిలు అబార్షన్లు, ఐ.వి ఫ్లూయిడ్స్, ఇంజెక్షన్లు చేస్తున్నారని, అవి వికటించి ప్రాణహాని కలిగిస్తున్నాయని తెలిపారు. సంఘంతో ఇవ్వబడిన సర్టిఫికేట్లు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్‌తో ధ్రువీకరించచడలేదని స్పష్టం చేశారు. అందువల్ల వారు ఎటువంటి అల్లోపతిక్ వైద్యం చేసేందుకు అర్హులు కారని స్పష్టం చేశారు.

జిల్లాలోని పిఎంపి, ఆర్‌ఎంపిలు డ్రెస్సింగ్ చేసి కట్లు వేడానికి, ప్రథమ చికిత్స చేయడానికి, నివారించగల వ్యాధులకు ముందస్తు సలహాలు ఇచ్చి ప్రభుత్వాస్పత్రులకు వెళ్లేందుకు సూచనలు ఇచ్చేందుకు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు.

రైల్వే అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి - పాతపట్నం

నౌపడ-గుణుపూర్ మధ్య ఉన్న టెక్కలి, తెంబూరు, గంగువాడ, పాతపట్నం, పర్లాకిమిడి రైల్వేస్టేషన్లను ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్, వాల్తేరు డిఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ శుక్రవారం సందర్శించారు. ఈ స్టేషన్ల పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పాతపట్నం రైల్వేస్టేషన్ పనులు పూర్తి కావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన రైల్వేస్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పన పనులకు శ్రీకారం చుడతామన్నారు. వారి వెంట పర్లాకిమిడి, పాతపట్నం, నౌపడ రైల్వేస్టేషన్ అధికారులు పాల్గొన్నారు.



రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న డిఆర్‌ఎం తదితరులు

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

ప్రజాశక్తి - ఎచ్చెర్ల


విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలని ట్రిపుల్ ఐటి డైరెక్టర్ బాలాజీ అన్నారు. జాతీయ సేవా పథకం యూనిట్-1 ఆధ్వర్యాన ట్రిపుల్ ఐటి ప్రాంగణంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం, ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యం కలిగిన విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిలో నైపుణ్యాలు, సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ పెద్దింటి ముకుందరావు మాట్లాడుతూ ఈనెల 17నుంచి అక్టోబరు రెండో తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. చదువుతో పాటు విద్యార్థి దశలోనే సేవా భావం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహన్‌కృష్ణ చౌదరి, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం అధికారి వి.సింహాచలం, జి.ఈశ్వర రావు, బి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ట్రిపుల్ ఐటి అధికారులు

క్రెడిట్ కార్డు మోసాలపై అప్రమత్తం


ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి



శ్రీకాకుళం : క్రెడిట్ కార్డు సంబంధిత మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి అన్నారు. బ్యాంకు ఖాతాల సమాచారం, క్రెడిట్, డెబిట్ కార్డు నంబరు, యుపిఐ పిన్, ఒటిపి, సివివి వంటి వివరాలు ఎవరితోనూ షేర్ చేయకూడదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ క్రెడిట్ కార్డుపై ఛార్జీలు పడతాయని గానీ బ్లాక్ అవుతుందని చెప్తూ అలా జరగకుండా ఉండాలంటే మీ వివరాలు నమోదు చేసుకోవాలని పంపించే లింక్‌లను క్లిక్ చేయొద్దని సూచించారు. క్రెడిట్, డెబిట్ కార్డు, బ్యాంకు ఖాతా నంబరు, కార్డు వెరిఫికేషన్ వాల్యూ (సివివి) నంబరు, ఎక్స్‌పైరీ డేట్ తదితర వ్యక్తిగత సమాచారాన్ని ఫోన్ కాల్‌లో గానీ, అన్ వెరిఫైడ్ లింక్స్ ద్వారా కానీ పంచుకోవద్దని తెలిపారు. కెవైసి వంటివి అప్‌డేట్ చేయడానికి ఎలాంటి థర్డ్ పార్టీ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవద్దని సూచించారు. బ్యాంకు వాళ్లు ఎప్పుడూ క్రెడిట్, డెబిట్ కార్డు ఇతర వ్యక్తిగత వివరాలు అడగరనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు. ఎవరైనా ఈ తరహా సైబర్ నేరాలకు గురైతే వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నంబరు 1930కు కాల్ చేయడం గానీ నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఎస్‌పిని కలిసిన మహిళా పిఎస్ డిఎస్‌పి

ప్రజాశక్తి - శ్రీకాకుళం



శ్రీకాకుళం మహిళా పోలీస్‌స్టేషన్ డిఎస్‌పి బి.రాజశేఖర్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఆర్.సంతోష్ కుమార్, మెళియాపుట్టి ఎస్ఐ పి.రమేష్‌బాబు ఎస్‌పిని కలిసి పూలమొక్కను అందజేశారు.


ఏచూరి చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న నాయకులు

ప్రజా పోరాటాల వేగుచుక్క ఏచూరి

ప్రజాశక్తి- రణస్థలం

ప్రజా పోరాటాల వేగుచుక్క సీతారాం ఏచూరి అని, ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, శ్రామిక ప్రజానీకానికి, ప్రజాస్వామ్య శక్తులకు, దేశ ప్రజలకు తీరనిలోటు అని నాయకులు సిహెచ్ అమ్మన్నాయుడు, వెలమల రమణ అన్నారు. సిపిఎం రణస్థలం శాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంతాప సభ శుక్రవారం నిర్వహించి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏచూరి భారత దేశంలో ప్రతిఒక్కరికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, మెరుగైన ఉచిత విద్య, వైద్యం, ఉపాధి కోసం నిరంతరం పోరాడుతూ, నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు నిలబడ్డారన్నారు. కార్మిక, రైతాంగ పోరాటాల మార్గదర్శి అని సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై రాజీ లేని పోరాటం చేసిన యోధుడన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలు కోసం, సమ సమాజం కోసం, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ సంతాప సభలో గొర్లె కృష్ణ, వి.లక్ష్మణరావు, డి.మహాలక్ష్మీ నాయుడు, మన్నేల నర్సింహులు, వి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


ఎస్‌పికి ఫిర్యాదు అందజేస్తున్న ఆశావర్కర్, గణపతి

న్యాయం చేయాలి

ఎస్‌పి గ్రీవెన్స్‌కు 16 వినతులు

ప్రజాశక్తి- పలాస

మండలంలోని కృష్ణపురానికి చెందిన ఆశా కార్యకర్త బూర్లె కృష్ణవేణి తనకు ప్రాణహాని ఉందని, తనపై అదే గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన నాయకులు దాడి చేశారని, ఎప్పటికప్పుడు గొడవలకు దిగుతున్నారని, తనకు న్యాయం చేయాలని జిల్లా ఎస్‌పి కె.వి.మహేశ్వరరెడ్డికు ఫిర్యాదు చేశారు. కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌లో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, ఆశావర్కర్ కృష్ణవేణి తనపై ఉద్దేశపూర్వకంగానే దాడి చేశారని, గతంలో కూడా ఇటువంటి ఘటనలు ఎదుర్కొన్నామని ఎస్‌పి దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటికే గతంలో జరిగిన దాడితో పాటు ఇటీవల జరిగిన దాడిపై కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి 16 ఫిర్యాదులు వచ్చినట్టు ఎస్‌పి తెలిపారు.


మాట్లాడుతున్న సింహాచలం

దళితులకు భూములు ఇవ్వాలి

ప్రజాశక్తి- బూర్జ

మండలం తోటవాడలో ఖాళీగా ఉన్న ఎరకం పేట మెట్ట భూములు 14 ఎకరాలు, దేవస్థానం భూమి 13 ఎకరాల 50 సెంట్లు నిరుపేదలైన 100 కుటుంబాల దళితులకు పంపిణీ చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాపు సింహాచలం, ఉపాధ్యక్షులు ఈశ్వరమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తోటవాడ గ్రామాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా దళితులతో దళితులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామంలో ఉన్న 100 కుటుంబాల దళితులకు సెంటు భూమి కూడా లేదని, గ్రామంలో ప్రభుత్వ భూములు, దేవస్థానం భూములు, మెట్ట భూములు, పోరంబోకు, బంజర భూములు ఉన్నాయన్నారు. కొంతమంది పెత్తందారులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై, రియల్ ఎస్టేట్లు పేరుతో ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నట్లు తెలిసిందన్నారు. ఈ సమావేశంలో ఆనందరావు, బొత్స శ్రీను, ఎస్.శ్రీనివాసరావు, బొత్స అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.


పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న చిరు వ్యాపారులు

ప్రత్యామ్నాయం చూపాలి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి పట్టుమహాదేవి కోనేరు గట్టు ప్రక్కన ఉన్న ఎస్‌సి ఆదిఆంధ్రవీధికి చెందిన పుట్ పాత్ వెండర్ను కాలువకు ఆటంకం అంటూ అక్కడ ఉన్న దుకాణాలను తొలగించారని ప్రత్యామ్నాయం చూపకుండా కాలయాపన చేయడంతో బతకడానికి ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కొల్లి ఎల్లయ్య అవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద తోపుడు బండ్లు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యామ్నాయం చూపేవరకు పాత స్థలంలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా తోపుడు బండ్లతో వ్యాపారాలు చేసుకుంటామని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ ఇఒతో ఫోన్‌లో మాట్లాడి సిబ్బందికి వినతపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉర్జాన మాధవరావు, యర్ర చిన్నమ్ముడు, రాము, ఉపేంద్ర రావు, కృష్ణమూర్తి, 14వ వార్డు మెంబరు, న్యాయవాది ధర్మారావు, బి.భుజంగరావు, సిఐటియు నాయకులు నంబూరు షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో సర్టిఫికేట్ కోర్సు

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యాన ఫుడ్ అడల్ట్రేషన్, ఇన్స్ట్రుమెంటల్ టెక్నిక్స్ అనే అంశంపై రూపొందించిన సర్టిఫికేట్ కోర్సును ప్రిన్సిపాల్ కె.సూర్యచంద్రరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కోర్సులు విద్యార్థులకు ఎంతగానో తోడ్పడతాయన్నారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సూర్య సునీత, కీర్తి, చాందిని, గీతిక, రోహిణి, కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్. కృష్ణారావు, ఐక్యుఎసి కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి పాల్గొన్నారు.

యువత కీలకపాత్ర పోషించాలి

ప్రజాశక్తి- పలాస

స్వచ్ఛతా హీ సేవలో యువత కీలకపాత్ర పోషించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిచ్చిమొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సేవాభావం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పీడీ మధు, అధ్యాపకులు బి.నర్సింహులు, ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలే చంద్రబాబు లక్ష్యం


మెళియాపుట్టి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోవిందరావు


నరసన్నపేట : మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేయటమే సిఎం చంద్రబాబు లక్ష్యంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం పురపాలక సంఘం పరిధిలోని 10వ వార్డు హడ్కోకాలనీ, 22వ వార్డు వెంకయ్యపేట ప్రాంతాల్లో రాష్ట్రంలో 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలనపై ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ వార్డు ఇన్‌ఛార్జి నాగళ్ల మురళీధర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన చేపట్టిన కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి ముందుకు దూసుకుపోతుందన్నారు. 100 రోజుల పాలనలో రూ.3 వేల పింఛన్‌ను రూ.4 వేలు, వికలాంగుల పింఛను రూ.6 వేలకు పెంచి ఏప్రిల్ నుంచి ఎరియర్స్‌తో సహా పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పీరుకట్ల విశ్వప్రసాద్, పేడాడ రామ్మోహనరావు, పేడాడ సూరపునాయుడు, తమ్మినేని గీతా సాగర్, నూక రాజు, సనపల ఢిల్లేశ్వరరావు, అన్నెపు భాస్కరరావు, తమ్మినేని చంద్రశేఖర్, బోర గోవిందరావు, కిల్లి సిద్ధార్థ, ఎన్ని శ్రీదేవి, కూన రాము తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని ఎపిహెచ్‌బి కాలనీ కార్గిల్ పార్క్ వద్ద నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించారు. మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసాద్, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: చాపరలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే గోవిందరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలాస వ్యవసాయ శాఖ ఎడి, మండల ప్రత్యేక అధికారి లింగాల మధుబాబు, తహశీల్దార్ ఎన్. హనుమంతరావు, ఎంపిడిఒ పడాల చంద్ర కుమారి, మాజీ ఎంపిపి ఎస్.మోహనరావు, సలాణ శరత్ కుమార్, టిడిపి అధ్యక్షులు భాస్కర గౌడ, జిల్లా టిడిపి మహిళా ఉపాధ్యక్షులు బూర్ల లలిత కుమారి, పరమేశ్వర్ రెడ్డి, కదంబల రాజు, పడాల శ్రీను, పిట్ట హరికృష్ణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నరసన్నపేట: మండలం కోమర్తిలో చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బలగ ప్రవీణ్ కుమార్, తహశీల్దార్, ఎంపిడిఒ, మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గొద్దు చిట్టిబాబు, పూతి రమణ, అడపా చంద్రశేఖర్, మాజీ సర్పంచ్‌లు శిమ్మ జగన్నాథం, ముద్దాడ అప్పలనాయుడు, మాజీ ఎంపిటిసి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: 13వ వార్డు బెల్లుపడలో ఇంటింటికి వెళ్లి పోస్టర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి వార్డు ఇన్‌ఛార్జి జానకీరావు, ధనుంజయ్, వెంకటరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నౌపడ: సంతబొమ్మాలి మండలం చెట్ల తాండ్రలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని టిడిపి మండల అధ్యక్షుడు తీరు భీమారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్న తుంగాంలో సర్పంచ్ సిమ్మ గోవిందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. నౌపడలోలో సుగ్గు లతమ్మ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోస్టర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, సచివాలయ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పాతపట్నం: మండలంలో గంగువాడ, రంకిని, చిన్న పద్మాపురం, పాతపట్నం పంచాయతీల్లో ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గంగువాడ, చిన్న పద్మాపురం కార్యకర్తలు సిరిపురం గంగాధరరావు, సలుగు గోవిందరాజులుతో పాటుగా స్థానిక కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పలాస: మండలంలోని అల్లుకోల పంచాయతీలో ఎంపిడిఒ రమేష్‌నాయుడు, పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు పాల్గొని ఇంటింటికి మన మంచి ప్రభుత్వం కార్యక్రమం పోస్టర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

జి.సిగడాం: మండలంలోని అన్ని గ్రామాల్లో మన మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పెంట, డిఆర్ వలస, నిద్దాం, ఆనందపురం, దవళపేట, నాగులవలస తదితర గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుమరాపు రవికుమార్, పజ్జపర్తి రఘురాం, మీసాల రవికుమార్, కె. సూరన్నాయుడు, బూరాడ వెంకటరమణ, జగన్నాథరావు, సాకేటి నాగరాజు, పాపారావు, కామోజుల సీతారాం పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలం సరియాపల్లి ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు వెలమల విజయలక్ష్మి, తర్ర రామకృష్ణ. ఇఒపిఆర్‌డి బి. రామారావు, నాయకులు శిమ్మ నారాయణ, పల్లి రాంబాబు, కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: మండల కేంద్రంలోని లావేటి వీధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్, ఎంపిడిఒ సీపాన హరిహరరావు, సర్పంచ్ రేగిడి లక్ష్మి, ఇఒ మోహన్ బాబు, ఎంపిటిసి అనకాపల్లి వాణి, ఎంపిటిసి ప్రతినిధి బాడాన శేషగిరి, టిడిపి నాయకులు బలగ శంకర భాస్కరరావు, కె.శ్రీనివాసరావు, పాపారావు, ఎ.శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఆమదాలవలస : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్


శ్రీకాకుళం అర్బన్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

లోకేష్‌ను కలిసిన కృష్ణ

ప్రజాశక్తి- సోంపేట


లోకేష్‌తో కృష్ణ

రాష్ట్ర ఐటిశాఖా మంత్రి నారా లోకేష్‌ను శుక్రవారం మామిడి పల్లికి చెందిన రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన కోదండ కృష్ణ కలిశారు. ఈ సందర్భంగా ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిధిలో డయాలసిస్ కేంద్రాన్ని, కొబ్బరి పార్క్‌ను ఏర్పాటు చేయాలని, జీడి పంటకు గిట్టుబాటు ధర ప్రకటించాలని, తమ సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరినట్లు తెలిపారు.


కృష్ణదాస్‌ను అభినందిస్తున్న నాయకులు

కృష్ణదాస్‌కు అభినందనలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వైసిపి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన ధర్మాన కృష్ణదాస్‌ను పలువురు వైసిపి నాయకులు అభినందించారు. నగరంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువా కప్పి సత్కరించారు. ఆయన్ను కలిసిన వారిలో పలు కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, పొందర అప్పన్న, దుంపల లక్ష్మణరావు, చింతాడ రవి, చింతాడ వరుణ్ తదితరులున్నారు.


సత్కారాన్ని అందుకుంటున్న రామ్మోహనరావు

ఆర్‌టిసి హెడ్ కానిస్టేబుల్‌కు సత్కారం

శ్రీకాకుళం అర్బన్: ఆర్‌టిసి శ్రీకాకుళం రీజియన్ పరిధిలోని పలాస డిపో సెక్యూరిటీ విభాగం హెడ్ కానిస్టేబుల్ గురుగుబెల్లి రామ్మోహనరావును రెండో డిపో మేనేజర్ శర్మ, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం ఎస్‌ఐ చంద్రి నాయుడు ఘనంగా సత్కరించారు. రామ్మోహనరావుకు ఇటీవల గౌరవ డాక్టరేట్ పట్టాతో పాటు సేవారత్న అవార్డు లభించింది. చదువుకు వయసుతో సంబంధం లేదని రామ్మోహనరావు నిరూపించారని, అలసట తెలియని వ్యక్తిగా కొనియాడారు.

డిప్లమో కోర్సుకు దరఖాస్తుల స్వీకరణ

ఎచ్చెర్ల: డా. బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆరు నెలల వ్యవధి గల ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ ఎడ్యుకేషన్ (ఇసిసిఇ) డిప్లొమో కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు వర్సిటీ రిజిస్ట్రార్ పి.సుజాత తెలిపారు. ఈ ధరఖాస్తులను యూనివర్శిటీ వెబ్‌సైట్ నుంచి గాని, విద్యా విభాగం నందుగాని పొందవచ్చునన్నారు. దరఖాస్తుతో పాటు విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, రూ.250 చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజు రశీదు జత చేయాలన్నారు. మరిన్ని వివరాలకు www.brau.edu.in చూడాలన్నారు. దరఖాస్తులను విద్యా విభాగానికి ఈ నెల 30లోగా అంద జేయాలన్నారు.

నకిలీ ధ్రువప్రతాలపై చర్యలు తీసుకోవాలి

టెక్కలి: జిల్లాలో బెంతు ఒరియా పేరుతో నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి ఉద్యోగాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు 500 మంది వరకు ఉద్యోగులు నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగాలు చేస్తున్నారని, ఈ విషయమై గతంలో పలుమార్లు ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా వారు స్పందించలేదన్నారు. అలాగే మెళియాపుట్టిలో ఐటిడిఎ ఏర్పాటు చేయాలని రెండేళ్ల నుంచి కోరుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

పలాస: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అకౌంటింగ్ అండ్ ట్యాక్సేషన్ (ఎఅండ్‌టి) గ్రూపులో అతిధి అధ్యాపక పోస్టుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.కాం, కో ట్యాక్సేషన్ స్పెషలైజేషన్ ఉన్నవారు అర్హులని, ఆసక్తి ఉన్న, అర్హత గల అభ్యర్థులు కళాశాలకు వచ్చి బయోడేటా అందించాలని, ఈ నెల 25న జరిజినల్ సర్టిఫికేట్లు, జిరాక్స్ కాపీలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు.

పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్



అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

పేదలి ఆకలి తీర్చడమే టిడిపి లక్ష్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ పక్కన ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ గత టిడిపి పాలనలో సిఎం చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదలకు రూ.ఐదుకే అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం అందించారన్నారు. వైసిపి అధికారంలోకి రాగానే జగన్మోహన్ రెడ్డి రద్దు చేశారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తానని ప్రకటించిన చంద్రబాబు హామీ నిలబెట్టుకుంటూ నేడు రాష్ట్రంలో అన్న క్యాంటీన్‌లను ప్రారంభించిందన్నారు. ఈ సందర్భంగా అల్పాహారాన్ని రుచిచూశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, జనసేన, బిజెపి కన్వీనర్లు రామ్మోహన్, సూరప నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీతా సాగర్, టిడిపి నాయకులు నూకరాజు, సనపల ఢిల్లీశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి


మాట్లాడుతున్న రెడ్డి శాంతి

ప్రజాశక్తి- పాతపట్నం

టిడిపి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టి వంద రోజులు గడుస్తున్నా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారని, ఇప్పుడు సూపర్ సిక్స్ పేరు ఎత్తితేనే ఏ ఒక్క కూటమి నాయకుడు మాట్లాడటం లేదన్నారు. తల్లికి వందనం, మూడు గ్యాస్ సిలెండర్లు, రైతులకు రూ.20 వేలు పెట్టుబడి సాయం, ప్రతి మహిళకు నెలకు రూ.1500, వాలంటీర్లకు ప్రభుత్వం రాగానే తిరిగి వారిని కొనసాగిస్తామని వాలంటీర్లను మోసం చేశారని, ఉచిత ఇసుక ఇస్తామని చెప్పి దానికి కూడా డబ్బులు వసూలు చేశారన్నారు. ప్రతి పథకం కోసం చెప్పిందొకటి, చేసిందొకటి అన్నట్టుగా ఉందన్నారు. కరోనా సమయంలో కూడా ఏ ఒక్క పథకాన్ని నిలుపుదల చేయకుండా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి పూర్తిస్థాయిలో పథకాలు అమలు చేసిన ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ప్రభుత్వ తప్పిదాలను కూడా జగన్మోహన్ రెడ్డిపైనే నిందలు వేయడం కూటమి నాయకులకు కొత్త కాదన్నారు. ఈ సమావేశంలో ఐదు మండలాల వైసిపి మండల అధ్యక్షులు రానా ఈశ్వరమ్మ, రెడ్డి జ్యోతిలక్ష్మి, సవిరిగాన ప్రదీప్, బొచ్చ నారాయణమూర్తి, విష్ణుమూర్తి, సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

పట్టణంలో కప్పుజాలరి-1, మహంతి వీధి, తురకవీధి కేంద్రాల్లో పోషకాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు వుండే ఆహార పదర్థాలు, ఆకుకూరలు, చిరుధాన్యాల కోసం వివరించారు. గర్భిణులకు పౌష్టికాహారం అందించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లీలారాణి, కలియ గౌడ్, సూపర్‌వైజర్లు బి.సుజాత, ఎస్.నీలవేణి, పి.పుష్పలత, జయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పలాస: మున్సిపాలిటీ పరిధి 4వ వార్డులో అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు పౌష్టికాహారంపై అవగాహన పెంచుకోవాలని గర్భిణిలకు, బాలింతలకు సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, వార్డు ఇన్‌ఛార్జి సిహెచ్ రామకృష్ణ, జనసేన నాయకులు టి.దేవరాజు, హెచ్‌ఎం టి.పాపారావు, అంగన్వాడీ కార్యకర్తలు టి.లలిత, ఇందుమతి, వి.లక్ష్మి, జయలక్ష్మి, వి.స్వాతి, రేవతి, ఎఎన్‌ఎం ఇంద్ర, ఆశావర్కర్లు రజని, పద్మ లలిత పాల్గొన్నారు.

సోంపేట: మండలంలోని లక్కవరం అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారాల ప్రదర్శన నిర్వహించారు. చిరుధాన్యాలతో తయారు చేసిన పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ తడక జోగారావు, ఎంపిటిసి పాలాకి రామ్మూర్తి, శ్రీరామ్మూర్తి నాయుడు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


ఇచ్ఛాపురం : పౌష్టికాహారం అందజేస్తున్న కౌన్సిలర్ లీలారాణి


టెక్కలి : పోటీలను ప్రారంభిస్తున్న గ్రామ పెద్దలు

ప్రారంభమైన గ్రిగ్స్ పోటీలు

ప్రజాశక్తి- టెక్కలి

మండలస్థాయి గ్రిగ్స్ పోటీలు శుక్రవారం మండలంలోని లింగాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రారంభమయ్యాయి. పోటీలను సర్పంచ్ సంపతరావు లక్ష్మీ రాఘవరావు, మాజీ సర్పంచ్ సంపతరావు సుజాత ప్రారంభించారు. విజేతలుగా నిలిచిన వివిధ పాఠశాలల క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బి.వైకుంఠరావు, ఎంఇఒలు దల్లి తులసీరావు రెడ్డి, దాసుపురం చిన్నారావు, ఎంపిటిసి గురువెల్లి శ్రీలత, విద్యాకమిటీ చైర్మన్ దవళ శరత్, నియోజకవర్గ క్రీడా ఇన్‌ఛార్జి బాడాన నారాయణరావు, వ్యాయామ ఉపాధ్యాయులు కె.కె.రామిరెడ్డి, ఎల్.నీలకంఠం, ఆదిశేషు, వెంకటరమణ, జగదీష్, నీలయ్య, రీతిసోనా, దివ్యవాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

పలాస: ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నియోజకవర్గ స్థాయి కబడ్డీ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ బాలబాలికల క్రీడాకారుల ఎంపిక ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఒ శ్రీనివాసరావు, హెచ్‌ఎం డి.దాసరధి, నియోకవర్గ సమన్వయకర్త వి.తవిటయ్య, టి.చిట్టివాబు, పిఇటిలు సిహెచ్ పద్మలోచన, ఎస్.రామారావు, ఎస్.చంద్రశేఖర్, న్యాయ నిర్ణేతలుగా బి.శంకరరావు, జి.లోకేశ్వరరావు, జె.నారాయణ, హరినాథ్, గీత, రమ్య, విజయ్, డి.సంతోష్, రోజా వ్యవహరించారు.

మానవత్వం చాటుకున్న విద్యార్థులు

పలాస: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం విజయవాడ వరద బాధితుల సహాయార్థం మధర్ థెరిస్సా స్కూల్ విద్యార్థులు రూ.లక్ష సేకరించి సిఎం రిలీఫ్ ఫండ్‌కు అందించాలని ఎమ్మెల్యే గౌతు శిరీషకు చెక్కును అందించారు. కార్యక్రమంలో మధర్ థెరిస్సా స్కూల్ కరస్పాండెంట్ వజ్జ గంగా భవాని, ఇన్‌ఛార్జి ఆర్.ప్రసాదరావు, జోగారావు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గౌతు శిరీషకు రూ.80 వేలు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హెచ్‌వి దొర, తమ్మినేని మాధవరావు, కొర్రాయి బాలకృష్ణ, సాసుమాన చంద్రమౌళి, యాళ్ల రవి పాల్గొన్నారు.

ఆమదాలవలస: పట్టణంలోని భవిత స్కూల్ చిన్నారులు వరద బాధితుల సహాయార్థం సేకరించిన విరాళం రూ.30 వేలు డిడిని పట్టణంలో ఎమ్మెల్యే రవికుమార్‌కు అందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సువ్వారి మురళీధరరావు, పాఠశాల హెచ్‌ఎం కె. వెంకటేశ్వరరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


పలాస : ఎమ్మెల్యే శిరీషకు చెక్కు అందజేస్తున్న గంగాభవాని

క్రైమ్ కార్నర్

జెఎల్‌ఎం ఆత్మహత్య

ప్రజాశక్తి- నందిగాం


శంకరరావు మృతదేహం

మండలం రతజన బొడ్డపాడు సచివాలయంలో సచివాలయ లైన్‌మేన్‌గా పనిచేస్తున్న అదే మండలం బెల్లుకొలకు చెందిన మొగిలిపాటి శంకరరావు (39) శుక్రవారం మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో తన ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య అనూష, కుమారుడు ఉన్నారు. అనారోగ్య కారణాల వలన అప్పులు పాలై అప్పులకు తట్టుకోలేక మానసిక ఒత్తిడికి గురై ఇంటిలో వంట గదిలో ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం టెక్కలి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. సోదరుడు పాపారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ షేక్ మహమ్మద్ అలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


సీజ్ చేసిన నాటుసారా, వాహనంతో అధికారులు

నాటుసారాతో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

కవిటి మండలం శిలగం జంక్షన్ వద్ద అక్రమంగా నాటుసారా తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు దాడి చేసి నాటుసారాను సీజ్ చేశారు. శుక్రవారం శిలాగం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా 240 లీటర్లు సారాను తుతుపురం నుంచి జాడుపుదుకి తీసుకుని వెళ్తున్న టాటా ఎసి వాహనాన్ని పట్టుకున్నారు. టాటా ఎసిలో ఒక వ్యక్తి పారిపోగా డ్రైవర్‌ను అరెస్టు చేసినట్టు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్‌ఐ అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి- పాతపట్నం

మండలం కొరసవాడకు చెందిన వ్యక్తి 93 మద్యం సీసాలు అక్రమంగా విక్రయించడానికి తరలిస్తుండగా ఎస్‌ఐ బి.లావణ్య సిబ్బందితో కలిసి శుక్రవారం పట్టుకొన్నారు. మద్యం సీసాలు స్వాధీన పర్చుకుని కేసు నమోదు చేశారు. ఆ వ్యక్తిని అరెస్టు చేసి పాతపట్నం కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టు 14 రోజులు రిమాండ్ విధించారు. మండల పరిధిలో అక్రమ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ తెలిపారు

ద్విచక్రవాహనం చోరీ

కోటబొమ్మాళి: స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో బజాజ్ డిస్కవరి ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. స్థానిక ఉపాధిహామీ పథకం కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కురమాన దామోదర్ శ్రీకాకుళంలో నివాసముంటున్నాడు. మండలంలో పనులు పరిశీలనకు వెళ్లేందుకు అవసరం ఉంటుందని మండల పరిషత్ అవరణలో పార్కింగ్ షెడ్‌లో తన ద్విచక్ర వాహనాన్ని పార్కు చేసేవాడు. యధావిధిగా శుక్రవారం వాహనం కోసం మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లగా ఆయన వాహనం లేదు. తాళాలు తన వద్ద ఉన్నప్పటికీ వాహనం ఎలా చోరీకి గురైందని ఆందోళన చెందాడు. ఈ మేరకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.


కుక్కల దాడిలో మృతి చెందిన ఆవు

కుక్కల దాడిలో ఆవు మృతి

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘంలోని 23వ వార్డు లక్ష్ముడుపేటలో కుక్కల దాడిలో గాయపడిన ఆవు మృతి చెందింది. లక్ష్ముడుపేటలో రెండు రోజుల క్రితం పాడి రైతు పైడి హరి నారాయణకు చెందిన ఆవుపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. గాయపడిన ఆవు చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందింది. గతంలో కూడా అదే రైతుకు చెందిన రెండు ఆవులు కుక్కల దాడిలో మృతి చెందాయని గ్రామస్తులు తెలిపారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

కమిషనర్‌ను కలిసిన ఎంజిఆర్

ప్రజాశక్తి- పాతపట్నం

పాతపట్నం నియోజవర్గంలో వ్యవసాయాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ జె.ఢిల్లీరావును శుక్రవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అమరావతిలో కలిసి వినతిపత్రం అందించారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, యంత్రాలు, పనిముట్లు సబ్సిడీపై సకాలంలో అందించాలని కోరారు. ఆయనతో పాటు బిజెపి పాతపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జి శరత్‌కుమార్ తదితరులున్నారు.



తవ్వకాలు చేపడుతున్న కూలీలు

ఇసుక కోసం ఆరాటం

ప్రజాశక్తి- టెక్కలి

గడచిన కొద్ది నెలల నుంచి భవన నిర్మాణాలకు అవసరమైన ఇసుక దొరక్కపోవటంతో భవన నిర్మాణదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇటువంటి తరుణంలో ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ఆమల్లోకి వచ్చినా టెక్కలిలో ఇంకా అమలు కాకపోవడంతో ఇసుక కోసం ఆరాటం ఎక్కువైంది. ఈ నేపథ్యంలో స్థానిక ఆర్‌టిసి గ్యారేజీ వద్ద గతంలో ఉన్న ఇసుక రీచ్ వద్ద గుంతలు తవ్వి వాటి నుంచి ఇసుక కోసం పాట్లు పడుతున్న చిత్రం ఇది.

రోడ్లపై పశువులను విడిచిపెట్టొద్దు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

మేజర్ పంచాయతీలో కొత్తగా నిర్మాణం చేపట్టిన ఇళ్లకు ఇంటి పన్నులు వేయించుకోవాలని లేకుంటే మూడు రెట్లు అపరాధ రుసుం విధిస్తామని కార్యదర్శి కె.వి.వి.జగన్నాధ రావు తెలిపారు. శుక్రవారం ఆటోతో ప్రచారం నిర్వహించారు. అలాగే పాత ఇళ్లకు కూడా పన్నులు కట్టాలని లేదంటే నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. రోడ్లపై ఆవులు విడిచిపెట్టరాదని, పశువులను విడిచిపెట్టిన యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చెత్త అరు బయట వేయకుండా పారిశుధ్య కార్మికులు వచ్చేటప్పుడు వారికి ఇవ్వాలన్నారు.

రేపు సాధన కమిటీ సమావేశం

ప్రజాశక్తి- సోంపేట



శ్రీనివాసరావు

బారువ రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల కోసం ఏర్పాటు చేస్తున్న రైల్వే నిలుపుదల సాధన కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని కన్వీనర్ రత్నాల శ్రీనివాసరావు కోరారు. కొర్లం బాలకృష్ణ జూనియర్ కళాశాలలో ఈనెల 22న ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే సమావేశానికి పరిసర గ్రామాల యువకులు, పెద్దలు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి- లావేరు

విజయనగరం మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌ను ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ శుక్రవారం చీపురుపల్లిలో పరామర్శించారు. ఇటీవల మాజీ ఎంపీ చంద్రశేఖర్ తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆక్షించారు. పరామర్శించిన వారిలో లావేరు జెసిఎస్ ఇన్‌ఛార్జి మీసాల శ్రీనువాసరావు, అదపాక ఎంపిటిసి గంట్యాడ సత్యం, రణస్థలం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రెడ్డి విశ్వేశ్వరరావు, కొండములగాం సర్పంచ్ గొర్లె అప్పల నాయుడు తదితరులున్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావద్దు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

యవత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని అర్బన్ సిఐ ఎ.విజయకుమార్ అన్నారు. శుక్రవారం జూనియర్ కళాశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గంజాయి సేవించడం వలన కలిగే అనర్థాలు, గంజాయి అమ్మకాలు, ట్రాన్స్‌ఫోర్ట్, గంజాయి పంటను పండించడం వంటి చట్ట వ్యతిరేక చర్యలను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.కిరణ్ కుమారి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నం: మహేంద్ర జూనియర్ కళాశాలలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై



టెక్కలి రూరల్: మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ

ఎస్ఐ బి.లావణ్య విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఇది మంచి ప్రభుత్వం'ను విజయవంతం చేయాలి

పలాస: వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటలో ఈ నెల 24న నిర్వహించనున్న 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం కూటమి నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయిన నేపథ్యంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిఎం చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రాధాన్యతా క్రమంలో అమలు చేస్తున్నాం న్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయడు హాజరుకానున్నారని తెలిపారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్‌రావు, టిడిపి నాయకులు కోట్ని దుర్గాప్రసాద్, సూరాడ మోహనరావు, గొరకల వసంతస్వామి, పుచ్చ ఈశ్వరరావు, కర్ని రమణ, గోవిందు పాపారావు, కణితి సురేష్‌కుమార్ చౌదరి పాల్గొన్నారు.



వజ్రపుకొత్తూరు : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న లక్ష్మణ తదితరులు

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, జిల్లా వైసిబి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా కార్యక్రమం ద్వారా డాబాల వద్ద ఎయిడ్స్‌పై లారీ డ్రైవర్లు, హెల్పర్లు తదితరులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.దేవేంద్రరెడ్డి కండోమ్ బాక్సులు, పోస్టర్లను ఆవిష్కరించారు. కండోమ్ ఉపయోగాలు, వాడే పద్ధతులు, సుఖవ్యాధులపై ప్రాజెక్టు మేనేజర్ ఎం.మాధవరావు వివరించారు. ఐసిటిసి కౌన్సిలర్ రాజశేఖర్ హెచ్ఐవి, ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో రాజశేఖర్, జయలక్ష్మి, రవికుమార్, రాజు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: పూండిలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సురక్షిత లైంగిక ప్రవర్తన, కండోమ్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ ఆధ్వర్యంలో మీకుతెలుసా కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మణ వివరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ రాంప్రసాద్, అవుట్ రీచ్ సిబ్బంది ఎస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల మహిళా సమాఖ్య ఎన్నిక ఏకగ్రీవం

సరుబుజ్జిలి: మండల మహిళా సమైక్య అధ్యక్షురాలుగా పేడాడ మణి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఐకెపి ఎపిఎం కమల కుమారి పాండియన్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి భవనంలో సంఘాల మహాజనసభ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించినట్లు ఆమె తెలిపారు. గ్రామ సంఘ అధ్యక్షులు 22 మంది హాజరై అధ్యక్షురాలు మణితో పాటు కార్యదర్శిగా ఉరిటి భాగ్యలక్ష్మి, కోశాధికారిగా బడద విజయలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎపిఎం తెలిపారు.

పొందూరు: వెలుగు కార్యాలయంలో ఎపిఎం గురుగుబెల్లి శ్యామలరావు అధ్యక్షతన మండల మహిళా సమాఖ్య (ఎంఎంఎస్) కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా పైడి అరుణను



పొందూరు : సన్మానిస్తున్న ఎపిఎం, సిబ్బంది

ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా బనిశెట్టి కుమారి, కోశాధికారిగా జడ్డు లక్ష్మి, కార్యదర్శిగా పెయ్యిల ఆదిలక్ష్మి, సంయుక్త కార్యదర్శిగా ముగడ మంగమ్మలను ఎన్నుకున్నారు.



తిరుపతిరావును సత్కరిస్తున్న కృష్ణమూర్తి రెడ్డి

ఆకట్టుకున్న గణితావధానం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

శాంతినికేతన్ పాఠశాల ఆవరణలో చైర్మన్ దక్కత కృష్ణమూర్తి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన 252వ గణిత దశావధానం కార్యక్రమం సభికులను అలరించింది. కంచిలి మండలం బూరగాంకు చెందిన గణిత అవధాని యగుమడ్డు తిరుపతిరావు మాస్టర్ గణితంలో 10 అంశాలపైన అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో సమాధానాలు చెప్పి ఆశ్చర్యపర్చారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తిరెడ్డి మాట్లాడుతూ గణితంపై ఉన్న భయాన్ని తొలగించి గణితంపై ఆసక్తి పెంచేలా గణిత దశావధానం ప్రక్రియ ద్వారా తెలుసుకోవచ్చునని అన్నారు. గణిత అవధాని తిరుపతిరావు మాస్టర్ మాట్లాడుతూ గణితాన్ని సరైన బోధనా పద్ధతులు ఉపయోగించి బోధిస్తే ఎంతో విజ్ఞానాన్ని పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ కె.సి.సింహాచలం, సురేష్ పట్నాయక్, శంకరరావు, రవికుమార్, పద్మజ, తనూజ, పార్వతి తదితరులున్నారు. అనంతరం అవధానిని సన్మానించారు.



మాట్లాడుతున్న వాకర్స్ పూర్వ గవర్నర్ గుప్తా

నేడు గిన్నిస్ రికార్డు లైవ్ వర్కౌట్స్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సమయం ఎంతో విలువైందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదిత్య వాకింగ్ అండ్ జుంబా డాన్స్ కోచ్ బి.దేవీప్రసాద్, వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ గవర్నర్ పి.జి గుప్తా అన్నారు. నగరంలోని పిఎస్ఎన్ఎం స్కూల్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన జుంబా డాన్స్ కార్యక్రమంలో మాట్లాడారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించడానికి శ్రీ ఫంక్షన్ హాల్‌లో లైవ్ వర్కౌట్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సుమారు 200 మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆదిత్య వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ సాయికృష్ణ, కార్యదర్శి బి.గారయ్య, కోశాధికారి బి.రామకృష్ణ, ఉపాధ్యక్షులు కె.పండా పాల్గొన్నారు.



రోడ్లను శుభ్రం చేస్తున్న ఆలయ సిబ్బంది

అరసవల్లిలో 'స్వచ్ఛత'

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యాన స్వభావ స్వచ్ఛత-సంస్కార స్వచ్ఛత కార్యక్రమాన్ని ఆలయ ఉద్యోగులు శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో చెత్తను తొలగించారు. ఆయానికి వచ్చే యాత్రికులు తీసుకొచ్చే ప్లాస్టిక్ కవర్లను తీసుకుని ప్లాస్టిక్ వాడకం వల్ల ఎదురయ్యే సమస్యలను వారికి వివరించారు. కార్యక్రమంలో ఆలయ ఇఒ డి.ఎల్.వి రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి- రణస్థలం

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి పంటలో సుడిదోమ ఉధృతి ఎక్కువగా కనిపిస్తుందని వ్యవసాయశాఖ ఉపసంచాలకులు వి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిలకదశలో దుబ్బుకి 10-15 దోమలు ఉన్నట్టయితే అంకురం నుంచి ఈనిక దశలో దుబ్బుకి 20-25 దోమలు ఉన్నట్టయితే తొలిదశలో ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని, దోమ ఉధృతి ఎక్కువగా ఉంటే పైమెట్రోజైన్ 50 డబ్ల్యూజి 0.6 గ్రాములు (లేదా) ట్రైఫ్లూమెజోపైరిమ్ 0.485 ఎంఎల్ (లేదా) ఇమిడాక్లోప్రిడ్ 40 ఎథిప్రోల్ 40 శాతం, డబ్ల్యూజి 0.25 గ్రాములు లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్లపై పడేట్లు పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. పంటలో కాండం తొలిచే పురుగును గుర్తిస్తే పిలకదశ, దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3 సిజి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున (లేదా) ఎసిఫేట్ 75 ఎస్.పి 1.5 గ్రాములు (లేదా) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 యస్.పి. 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని, అంకురం నుంచి చిరుపొట్ట దశలో ఎకరాకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 యస్.పి 2 గ్రాములు లేదా క్లోరాం ట్రానిలిప్రోల్ 18.5 యస్.సి 0.3ఎంఎల్‌ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

నందిగాంలో అన్నదానం

నందిగాం: వినాయక నవరాత్రుల్లో భాగంగా నందిగామ చింతగుడ్డి కాలనీలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు పట్నాన శ్రీనివాసరావు, తాళభద్ర శ్రీనివాసరావు, సంతోష్ కుమార్, గోపాలకృష్ణ తదితరులున్నారు.